క్లుప్తంగా

అంగన్‌వాడీలో బాలింతకు సీమంతం



పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని రెండో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక కార్యకర్త, కౌన్సిలర్ అక్కమ్మ ఆధ్వర్యంలో గర్భిణికి సోమవారం సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీలో సీమంతాలు చేసేందుకు అవకాశం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్‌గా నరేందర్



ఆత్మకూర్: స్థానిక ఎస్ఐగా నరేందర్ విధుల్లో చేరారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎస్ఐగా విధులు నిర్వహించిన మహ్మద్ జావేద్ నుంచి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. మాగనూర్ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజలందరూ సహకరించాలని కోరారు.

నేడు విద్యా దినోత్సవం



ఖిల్లాఘనపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో మంగళవారం విద్యా దినోత్సవం నిర్వహించాలని ఎంఈఓ ఉషారాణి సూచించారు. విద్యా దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద విడుదల చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన బెల్లం, రాగి పిండిని ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.

నవోదయ, గురుకులకు ఉచిత శిక్షణ

ఆత్మకూర్: పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ నవోదయ, గురుకుల కోచింగ్ సెంటర్‌లో దివ్యాంగులు, అనాథ పిల్లలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు మీర్జాఅన్వర్‌బేగ్, మీర్జా అక్తర్‌బేగ్ తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరంలో 4, 5వ తరగతిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జూన్ నుంచి 2024 ఏప్రిల్ వరకు శిక్షణ ఇస్తామన్నారు. దివంగత హెడ్‌మాస్టర్ మీర్జాయూసుఫ్‌బేగ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను దివ్యాంగులు, అనాథ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 77948 07052 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

చెక్కు అందజేత



పాన్‌గల్: మండలంలోని శాగాపూర్‌తండాకు చెందిన నేనావత్ నరసింహకు కాంగ్రెస్ తరపున మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సీఆర్ జగదీశ్వర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ ఇటీవల ప్రమాదవశాత్తుతో మృతి చెందాడన్నారు. ఆయనకు కాంగ్రెస్ సభ్యత్వం ఉండటంతో పార్టీ తరపున బీమా చెక్కు మంజూరైనట్లు పేర్కొన్నారు. మంజూరైన బీమా చెక్కును రాహుల్‌గాంధీ జన్మదినం రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు

విద్యుతాఘాతంతో గేదె మృతి

గోపాల్‌పేట: విద్యుత్ షాక్‌కు గురై గేదె మృతి చెందిన ఘటన మండలంలోని తాడిపర్తిలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల మేరకు.. తాడిపర్తికి చెందిన నక్క పాపయ్య గేదెను ఇంటి నుంచి పొలం దగ్గరికి తీసుకువెళ్తేందుకు వదిలాడు. రోడ్డుపై నుంచి వెళ్తుండగా పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు గేదె తగిలింది. దీంతో విద్యుతాఘాతానికి గురైన గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేనందునే ప్రమాదం జరిగిందని బాధితుడు వాపోయాడు. తనకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయాలని కోరాడు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ఆత్మకూర్: తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పోషకాహార కిట్లను వైద్యాధికారి డాక్టర్ శరత్ అందజేశారు. మొదటి కిట్టు 14వ వారం నుంచి 26వ వారం వరకు స్థానిక పీహెచ్‌సీలో, రెండో కిట్టు జిల్లా ఆస్పత్రిలో పొందాలని సూచించారు. గర్భిణుల్లో రక్తహీనత అరికట్టేందుకు ప్రభుత్వ ఈకార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్లు సామ్రాజ్యలక్ష్మి, సురేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



పెబ్బేరులో..



పాన్‌గల్ రైతువేదిక వద్ద..



ఖిల్లాఘనపురంలో..

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కొత్తకోట: సీఎం కేసీఆర్ సూచనల మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'తెలంగాణకు హరిహహారం'లో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ సుఖేశిని పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంతో ప్రజల్లో సైతం పచ్చదనం గురించి చైతన్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పొగాకు విశ్వేశ్వర్, కౌన్సిలర్లు పద్మ, సంధ్య, రాములుయాదవ్, రాములు, రామ్మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుభాష్, వసీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: మొక్కలను నాటి వాటిని సంరక్షించడంతోనే జీవ మనుగడ సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ, రహదారి మధ్యలోని డివైడర్లలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీఎస్ గోపి, ఎస్ఐ శివశంకరనాయుడు, కౌన్సిలర్ లెనిన్, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, కోఆప్షన్ సభ్యులు షానవాజ్, అడ్వకేట్ రాజేందర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

ప్రాజెక్టు భూముల్లో..

వన సంపద కార్యక్రమంలో భాగంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద ఇరిగేషన్ భూముల్లో సోమవారం అధికారులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, రైతు సమితి మండల అధ్యక్షుడు చుక్క ఆశిరెడ్డి, ప్రాజెక్టు డీఈ నారాయణ, ఏఈ అంజనేయులు, ఏపీఓ బాలయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు రఘు, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్: గ్రామాల్లో పచ్చదనం అలుముకుంటే పర్యవరణానికి ఎంతోమేలు చేకూరుతుందని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల్లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామస్తులతో కలసి ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీను, జెడ్పీటీసీ శివరంజని, వైస్‌ఎంపీపీ కోటేష్, తహసీల్దార్ సింధూజ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింగ్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీఉ, కార్యాదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాన్‌గల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతువేదిక, పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ చక్రపాణి, ఏపీఓ కుర్మయ్య, పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్ రెడ్డి, ఏఎస్ఐ రాందాసు, ఎంపీఓ రఘురాములు, హెచ్‌సీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



గోపాల్‌పేటలో హరితోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



శ్రీరంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పెబ్బేరు: పట్టణ కేంద్రంలో హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ హరితహారంలో ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మత్స్య కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ , కౌన్సిలర్లు, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం 9వ హరితోత్సవ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పండుగ వాతావరణంలో జరుపుకొన్నారు. గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో పంచాయతీ కార్యదర్శులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు.

గోపాల్‌పేట: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో హరితోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, సర్పంచ్ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అలాగే రేవల్లి మండలంలో ఎంపీపీ సేనాపతి ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లెక్చరర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.



అమరచింత పోలీస్‌స్టేషన్ ఆవరణలో..



కొత్తకోటలో..



ఆత్మకూర్‌లో..



నందిమళ్లలో జూరాల ప్రాజెక్టు వద్ద..

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



గర్భిణులకు కిట్లు అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు



పెబ్బేరులో..

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను సోమవారం ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యూట్రిషన్ కిట్లలో న్యూట్రిషన్ పౌడర్, కేజీ ఖర్జూర పళ్ల, అర కేజీ నెయ్యి, మూడు ఐరన్ సిరప్‌లు, పల్లి పట్టీలు ఉంటాయన్నారు. కిట్లలోని పదార్థాలను క్రమ పద్ధతిలో తీసుకుంటే గర్భిణులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా జన్మిస్తారన్నారు. మండలానికి మొత్తం 45 కిట్లు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ చక్రపాణి, ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు సోమవారం న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనతతో ఇబ్బందులు పడకుండా కిలో న్యూట్రిమిక్స్ పౌడర్, మూడు ఐరన్ సిరప్‌లు, కిలో ఖర్జూర పండ్లు, అర కిలో నెయ్యి, ఒక అల్బెండజోల్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాముడు, సీహెచ్‌ఓ అమృత, సత్యమ్మ, హెల్త్‌సూపర్ వైజర్ వెంకటసుబ్బమ్మ, సూర్య నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని ఏడు జెడ్పీహెచ్ పాఠశాలల హెచ్‌ఎంలకు నోట్‌బుక్స్‌ను ఎంఈఓ జయశంకర్ అందజేశారు. ఏడు పాఠశాలలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న 1,400మంది విద్యార్థులకు ఈ ఏడాది ఉచిత నోట్‌బుక్స్ అందజేయడంతో పాటు గుడ్లు ఇవ్వని రోజులు మంగళ, గురు, శని వారాల్లో రాగిజావను ఉదయం 9గంటలకు అందిస్తామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపినాథ్, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలను ఎస్ఓ లక్ష్మీదేవమ్మ అందజేశారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేశారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఓ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది ఉన్నారు.



ఒకే విడతలో రైతు రుణమాఫీ చేయాలి

ఆత్మకూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులందరికీ ఒకేసారి రూ.లక్ష రుణమాఫీ చేయాలని, బ్యాంకుల్లో మళ్లీ రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా కార్యదర్శి రాబర్ట్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సరిదిద్దాలని, కౌలు రైతులకు, రైతులకు పంటల నష్ట పరిహారం అందజేయాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సింధూజకు అందజేశారు. కార్యక్రమంలో మోషు, భీమన్న, గోవర్ధన్, చెన్నప్ప, రాజు, కుర్మన్న, శివరాములు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నేటి నుంచి సయ్యద్ షా ఫఖీరుల్లా షా ఖాద్రీ ఉర్సు



ఉత్సవాలకు ముస్తాబయిన దర్గా

పెబ్బేరు: మండలంలోని సూగూర్‌లో మంగళవారం నుంచి సయ్యద్ షా ఫఖీరుల్లా షా ఖాద్రీ ఆల్ చిస్తీ రహమతుల్లా అలై ఉర్సు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి సయ్యద్ మక్బూల్ పాషా ఖాద్రీ సజ్జాదా నషీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్సులో భాగంగా 20న పాత సూగూర్‌లో తలీబ్ షా మౌలా ఖాద్రీ దర్గా నుంచి గంధాన్ని సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుతో దర్గాకు తరలిస్తారు. 21న దీపారధన ఖవ్వాలీ సంస్కృతిక కార్యక్రమాలు, 22న ఫాతెహాతో ఉత్సవాలు ముగిస్తాయని పేర్కొన్నారు. అలాగే మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న సయ్యద్ షా ఫఖీరుల్లా షా శాద్రీ ఉర్సు ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు అన్నదానం చేస్తున్నామని తెలిపారు.

'చేయూత' దరఖాస్తుల గడువును పెంచాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పాన్‌గల్: బీసీ కుల వృత్తిదారులకు ప్రభుత్వం అందించే రూ.లక్ష చేయూత దరఖాస్తుల గడువును పొడిగించాలని కోరుతూ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ దేవేందర్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్ మాట్లాడారు. ప్రభుత్వం కుల వృత్తిదారులకు అందించే రూ.లక్ష సాయం దరఖాస్తులకు అనేక కొర్రిలు పెట్టడం, మరో పక్క ఆన్‌లైన్ సాంకేతిక సమస్యలతో తహసీల్దార్ కార్యాలయం ద్వారా పొందే ధ్రువపత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో చాలా మంది దరఖాస్తు చేసుకోవడానికి గడువును పొడిగించి అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చక్రపాణికి అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు భీమయ్య, రైతుసంఘం నాయకులు జంబులయ్య, సీఐటీయూ నాయకులు వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల తోడ్పాటు

పాన్‌గల్: ప్రభుత్వ పాఠశాలలకు దాతలు అందిస్తున్న తోడ్పాటు వెల కట్టలేనిదని ఎంఈఓ లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని దావాజిపల్లికి చెందిన తలకంటి రాజేశ్వర్‌రెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం సరస్వతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 60 వేల విలువ గల బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పలువురు దాతలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు ఆర్థిక తోడ్పాటు చేయడం హర్షించదగిన విషయం అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకోవాలని సూచించారు. సొంత గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు తమ తల్లి జ్ఞాపకార్థం ఆమె పేరు మీద చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దాత రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్యయాదవ్, పాఠశాల హెచ్‌ఎం బద్రూనాయక్, నాయకులు యుగంధర్‌గౌడు, కృష్ణయ్య, మన్నెంయాదవ్, కృష్ణయ్యగౌడు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ, దాత రాజేశ్వర్‌రెడ్డి

ఇందిరమ్మ పాలన రాహుల్‌గాంధీతోనే సాధ్యం

వనపర్తి టౌన్: వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజల కష్టాలు తీరనున్నాయని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ అన్నారు. రాహుల్‌గాంధీ జన్మదినాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం, రాజీవ్‌చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటం ఎదుట కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్లరవి, కమ్మర్ మియా, నందిమల్ల యాదయ్య, సమద్ మియా, బొంబాయి మన్నెంకొండ, ఎల్లన్న, గంధం కృష్ణబాబు, మధుగౌడ్, దివాకర్ యాదవ్, బాబా, రోహిత్, పెంటన్న, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ 53వ జన్మదినాన్ని సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీఎమ్మార్ వర్గం, కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అనుచరులు వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎమ్మార్ అనుచరులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్ తన వర్గం కార్యకర్తలతో కలిసి కొత్తకోట చౌరస్తాలో నుంచి స్థానిక అంబా భవానీ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, కావలి అశోక్, కృష్ణారెడ్డి, ప్రశాంత్, మేస్త్రీ శ్రీనివాసులు, చీర్ల నాగన్నసాగర్, శ్రావన్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: ఇందిమ్మ పాలన రాహుల్‌గాంధీతోనే సాధ్యమని, కాంగ్రెస్ వస్తేనే అందరికీ మేలు జరుగుతుందని ఆ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యలయంలో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పరమేష్, విజయలక్ష్మి, షబ్బీర్, హుస్సేన్‌మియా, వెంకటన్న, ఈర్లదిన్నె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, శ్యామ్, ప్రకాశం, హన్మంత్ నాయక్, పోసిరిగారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయవర్ధన్‌రెడ్డి, వెంకట్రాములు, సురేందర్‌గౌడ్, నరేందర్, జగదీశ్వర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, సర్వేష్, చంద్రశేఖర్, సాయిగౌడ్, సునిల్, రాముడు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రమేష్, కృష్ణయ్యయాదవ్, దేవిజానాయక్, ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్‌యాదవ్, డాక్టర్ నరేందర్‌గౌడ్, శర్వంద, లింగస్వామి, అజీమ్, గౌస్‌పాషా, బాల్‌రెడ్డి, యాదయ్య, బాబు, రవిందర్‌గౌడు, మైబు, శ్రీనువాసులు, నరింహ, చెన్నయ్య, దయాకర్, లింగం పాల్గొన్నారు.



వనపర్తిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అమరచింతలో..